



Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 262 | శుక్రవారం 13 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఇరాన్ అధ్యక్షుడికి 'మోడీ' ఫోన్

- భారతీయుల భద్రతకు విజ్ఞప్తి
- శాంతికి అనుకూలంగా ఉన్నామని వ్యాఖ్య
- ట్రంప్ సూచనల మేరకే అని ప్రచారం



న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ సంక్షోభం నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. యుద్ధం ప్రారంభమయ్యాక మోడీ చేసిన తొలి ఫోన్ కాల్ ఇదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్‌తో భారత పౌరుల భద్రత, వస్తుసేవలు, ఇంధన సరఫరా అంశాలపై మోడీ మాట్లాడారు. పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌర ప్రాణనష్టం, మౌలిక సదుపాయాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి, స్థిరత్వానికి భారతదేశం కట్టుబడి ఉంటుందని చెప్పారు. చర్చల ద్వారా సమస్యల్ని పరిష్కరించుకోవాలని సూచించారు. అయితే ఇరాన్ హార్మూజ్ జలసంధిని దాదాపు మూసివేసిన సమయంలో ఈ సంభాషణ జరిగింది. అంతకు ముందు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రస్తుత పరిస్థితి గురించి

- మిగతా 2లో..

## ఇది ప్రారంభం మాత్రమే...

- గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది
- దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక
- గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన
- ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ
- ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన
- ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి




న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర

- మిగతా 2లో..

## ప్రపంచానికే వైద్య సేవలు అందించాలి

- ఆ దిశగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది
- విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
- ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మందుల ఉత్పత్తి
- మానవతా దృక్పథంతో వైద్యం అందించాలి
- ఏడాదిలో ఒక నెల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయాలి
- మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవ్వాలి
- మెడికవర్ ఆస్పత్రి 25వ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో సీఎం



మణికొండ– సూర్య వాస్తవం

విద్య, వైద్యం, వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచానికి వైద్య సదుపాయం అందించే కేంద్రంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మందుల ఉత్పత్తి

- మిగతా 2లో..

## ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్దిదారులకు సంక్షేమ లేఖలు

- పెట్టుబడుల గురించి ఆలోచించినట్టే... పేదల గురించి ఆలోచించాలి
- వేధింపులు లేకుండా పన్నుల వసూళ్లు పెరగాలి
- ఏపీలో పనులు చేస్తూ... వేరే రాష్ట్రాల్లో పన్నులు కడతామంటే ఎలా...?
- విద్యార్థులకు గుర్తుండిపోయేలా యూనివర్శిటీల్లో స్నాతకోత్సవాలు
- 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:

రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తోందని... ఆ పథకాలకు సంబంధించిన ఓనర్షిప్ తీసుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల మీద ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- మిగతా 2లో..



## వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు

2

## ఈ ప్రాజెక్టుపై అపోహలు వద్దు...

- మత్స్యకారులను కంటికిరెప్పలా చూసుకునే బాధ్యత మాది
- జువ్వలదిన్నెలో లోకేశ్
- మారిటైమ్ గ్లోబల్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్
- నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో అటానమస్ షిప్ యార్డ్‌కు శంకుస్థాపన
- దేశంలోనే ఇది తొలి అటానమస్ మారిటైమ్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్
- ప్రాజెక్టుతో తీర భద్రత, మత్స్యకారుల ఉత్పాదకత పెరుగుతాయని వెల్లడి
- ఏపీలో పెట్టుబడులకు చంద్రబాబు బ్రాండ్, డబుల్ ఇంజన్ సర్కారే కారణమన్న లోకేశ్



నెల్లూరు– సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్‌ను మారిటైమ్ ఇన్నోవేషన్, అటానమస్ సిస్టమ్స్ రంగంలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, రాష్ట్రంలో దేశ సముద్ర సాంకేతికత, తీర భద్రత, బ్లూ ఎకానమీలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మించనున్న అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, ఇది కేవలం ఒక పరిశ్రమ ప్రారంభోత్సవం కాదని, భారతదేశ సముద్ర సాంకేతిక భవిష్యత్తుకు నాంది అని అభివర్ణించారు. దేశంలోనే రెండవ అతిపెద్ద తీరరేఖ కలిగిన ఆంధ్రప్రదేశ్‌కు సముద్రం జీవనోపాధి, వాణిజ్యం, సంస్కృతికి కేంద్రమని మంత్రి పేర్కొన్నారు. "లక్షలాది మత్స్యకార కుటుంబాలు సముద్రంపై ఆధారపడి జీవిస్తున్నాయి. వారి భద్రత, జీవనోపాధిని మెరుగుపరిచేందుకు

- మిగతా 2లో..



## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

- రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న
- చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ
- మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ
- వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

2

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఇరాన్ అధ్యక్షుడికి 'మోడీ' ఫోన్

(మొదటిపేజీ తరువాయి)

ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరఘ్చితో ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచనల మేరకే మోడీ ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్ చేసి మాట్లాడినట్టు ప్రచారం జరుగుతోంది. యుద్ధం ప్రారంభమై 13 రోజులు దాటినా ఇరాన్ లొంగకపోవడంతో ట్రంప్ ఈ తరహా దౌత్యానికి ప్రయత్నిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇది ప్రారంభం మాత్రమే...

(మొదటిపేజీ తరువాయి)

సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు. ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు.

తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

### ఇఫ్తార్ విందులు సరే...

## రంజాన్ తోఫా ఏది?

- రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న
- చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ
- మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ
- వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

అమరావతి– సూర్య వాస్తవం

ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు

- నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే పార్టీ పుట్టిందన్న జగన్
- విలువలు, విశ్వసనీయతకు పార్టీ కట్టుబడి ఉంటుందన్న వైసీపీ అధినేత
- వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవంలో జగన్ భావోద్వేగం!

తాడేపల్లి– సూర్య వాస్తవం

2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ... 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరం లోకి అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. ఈరోజు జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పార్టీ అధినేత జగన్ వైసీపీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. పార్టీ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే ఈ పార్టీ పుట్టిందని జగన్ గుర్తుచేశారు. తాను ఇచ్చిన ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశను, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందని... వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజల సొత్తు అని, మొదటి నుంచి తాను కేవలం ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వైసీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. వైసీపీ అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందని ఆయన కార్యకర్తల్లో ధైర్యం నింపారు. తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి గుండెకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైఎసీపీ శ్రేణులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011లో స్థాపించబడిన ఈ పార్టీ, 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఎక్స్ వేదికగా కూడా ఆయన భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం.

### ప్రజా ప్రతినిధుల ద్వారా

## లబ్ధిదారులకు సంక్షేమ లేఖలు

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈ మేరకు వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం తరపున లేఖను అందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ లబ్ధిదారుకూ ప్రతీ నెలా ఏం లబ్ధి కలిగిందో తెలిసేలా చేయాలి. ఏ కుటుంబానికి ఏం లబ్ధి కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుంది. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్సుమెంట్ లాంటివి లబ్ధిదారులకు తెలియాలి. పథకం అమలు చేసే ముందు... లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమ చేసే ముందు ప్రతి లబ్ధిదారు కుటుంబానికి సంక్షేమ లేఖలు అందేలా చూడాలి. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలి. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్ధిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారు. మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారు. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్సు చేసింది. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవల్ని వినియోగించుకుని పీ4 సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలి. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలి. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తాం. అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. అన్నా క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగాం. అంగన్ వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నాం. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాం. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్ల వ్యయం చేశాం. సంక్షేమ పథకాలు లాస్ట్ మైల్ డెలివరికి చేరడమనేది లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలి. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పని చేయాలి. ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తాం... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటాం. సాలిడ్, లిక్విడ్ మేనేజ్మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలి. తడి వ్యర్థాలను కాంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలి. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలి. వీ బీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదు... దీనికి అనుగుణంగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పెట్టుడులు గురించి ఎలా ఆలోచిస్తు న్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించీ కలెక్టర్లు ఆలోచించాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రతి రంగంలో వృద్ధి సాధించి జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి అన్నారు. "పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి. ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్ అభివృద్ధి జరిగితే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వస్తుంది. ప్రతీ రంగంలోనూ వృద్ధి సాధించటం ద్వారా జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలు వేరే రాష్ట్రాల్లో పెట్టుకున్నారు పనులు మాత్రం మన రాష్ట్రంలో చేస్తున్నారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలోని కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రావటం లేదు. ఇది సరి కాదు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనుల్లో కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్రంలో చెల్లించేలా చూడాలి. పన్ను వసూళ్ల విషయంలో అనవసరపు వేధింపులు వద్దు. పన్ను ఎగవేతలు ఉండకూడదు. పన్నుల పరిధిలో ఉన్నవారు తప్పించుకోవడానికి వీల్లేదు... పన్నులు చెల్లించేలా చూడాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి పన్ను ఎగవేతకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. పాఠ్యాంశాల్లో కాలానుగుణంగా మార్పులు రావాలి. ప్రస్తుత అవసరాలు, అభివృద్ధికి అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి. చీజజు=ు సహా వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలను, విశ్వవిద్యాలయాలను సంప్రదించి అధ్యయనం చేయాలి. వయోజన విద్యకు సంబంధించి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించటంలో కలెక్టర్లు పూర్తి శ్రద్ధ పెట్టాలి. జాతీయ స్థాయి విద్యా సంస్థలు అనుసరిస్తున్న పాఠ్యాంశాలు... మన విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను సమీక్షించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్యాబోధన ప్రమాణాల్లో ఎక్కడున్నామనేది అధ్యయనం చేయాలి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు ఉన్నత విద్యలో అగ్రస్థానంలో ఉన్నాయి. గత పాలనలో టీచర్లను కూడా రిక్రూట్ చేయలేకపోయారు. స్కిల్ డెవలప్మెంట్ ను రీస్ట్రక్చర్ చేసి... ఉద్యోగావకాశాలు లభించేలా చర్యలు చేపట్టాలి. స్నాతకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి. విదేశాల్లో దీనిని అపురూపమైన ఘట్టంగా నిర్వహిస్తారు. విద్యార్థులకు చిరస్థాయిగా గుర్తుండి పోయేలా విశ్వవిద్యాలయాల్లో కాన్వోకేషన్ ప్రక్రియ జరగాలి. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యా సంస్థల రేటింగ్ ఎలా ఉందో పరిశీలించాలి."అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

### ప్రపంచానికే

## వైద్య సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోనే జరుగుతోందని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ప్రపంచవ్యాప్తంగా నాలుగు కోవిడ్ టీకాలు ఉత్పత్తి అయితే అందులో మూడు టీకాలు మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేశామని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యులు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రవర్తన ద్వారా కూడా రోగి ఎంతో ఉపశమనం పొందుతాడని అన్నారు. రాష్ట్రంలో మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని, అప్పుడే ఆయా కుటుంబాలు పుష్టిగా ఉంటాయని సూచించారు. గురువారం రంగారెడ్డి జిల్లా నానక్‌రామ్‌గూడలోని ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ పరిధిలో మెడికవర్ ఆస్పత్రి 25వ బ్రాంచ్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్‌యాదవ్ రఘువీర్ రెడ్డి, మెడికవర్ ఆస్పత్రి చైర్మెన్ అనిల్ కృష్ణతో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం ప్రసంగించారు. మెడికవర్ ఆస్పత్రి 2014లో ప్రారంభమై 12 ఏండ్లుగా ఉత్తమ సేవలు అందించడం వల్లనే దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు. మానవత్వంతో కూడిన వైద్య సదుపాయం అందించినప్పుడే రోగులు సంతృప్తి చెందుతారని తెలిపారు. 550 బెడ్లు, 18 ఆపరేషన్ థియేటర్లతో ఆస్పత్రి ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఫార్మా ఇండస్ట్రీలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మందుల ఉత్పత్తిలో మన రాష్ట్రానికి 40 శాతం వాటా ఉందన్నారు. వైద్య రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రయివేట్ వైద్యులు కూడా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏడాదిలో కనీసం ఒక నెల పనిచేయాలని అన్నారు. అప్పుడే వైద్యులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. హైదరాబాద్ దేశంలో ప్రముఖ హెల్త్‌కేర్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందన్నారు.

అత్యాధునిక వైద్య సాంకేతికతతో కూడిన ఆస్పత్రుల స్థాపన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ఇటువంటి ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఎంతో సహాయపడతాయని తెలిపారు. మెడికవర్ ఆస్పత్రుల ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జి. అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించామని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎ. శరత్ రెడ్డి మాట్లాడుతూ.. 640–స్లైస్ సీటీ స్కాన్, వేగవంతమైన హార్ట్ స్కానింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఖచ్చితమైన నిర్ధారణ చేసి రోగులకు సమయానికి చికిత్స అందించొచ్చని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.హరికృష్ణ మాట్లా డుతూ.. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారుతున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి వైద్య సేవల అవసరం పెరుగుతోందని, ఆ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డైరెక్టర్ డా. ఎ.ఆర్. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ఆధునిక వైద్య పరికరాలు, సమగ్ర వైద్య విధానాలతో ఈ ఆస్పత్రి రోగులకు వేగవంతమైన, సమర్థవంతమైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

## ఈ ప్రాజెక్టుపై అపోహలు వద్దు...

(మొదటిపేజీ తరువాయి)

సాంకేతికతను వినియోగించడం అత్యంత ముఖ్యం. ఈ రోజు ప్రారంభమవుతున్న ప్రాజెక్ట్ ఆ లక్ష్యాన్ని నెరవేరుస్తుంది" అని లోకేశ్ తెలిపారు.

**దేశంలోనే తొలి అటానమస్ షిప్ బిల్డింగ్ సెంటర్**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పక్కనే 29.58 ఎకరాల విస్తీర్ణంలో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థ దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మిస్తోందని లోకేశ్ వెల్లడించారు. ఈ కేంద్రంలో మనుషులు లేని సముద్ర నౌకలు (అటానమస్ షిప్స్), అండర్ వాటర్ వెహికల్స్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలు వంటి అత్యాధునిక సాంకేతికతలను అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఇవి తీరప్రాంత భద్రత, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

**మత్స్యకారులకు సాంకేతిక భరోసా**

ఈ ప్రాజెక్టుపై మత్స్యకార సోదరులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. "ఈ టెక్నాలజీ దేశ రక్షణకే కాదు, మీ జీవితాలను మెరుగుపరచడానికి కూడా ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో మీకు రియల్ టైం వాతావరణ సమాచారం, చేపల గుంపులను గుర్తించడం, నావిగేషన్ సహాయం అందిస్తుంది. దీనివల్ల మీ భద్రత పెరిగి, ఇంధన వ్యయం తగ్గి, ఉత్పాదకత పెరుగుతుంది. మత్స్యకారులను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది" అని హామీ ఇచ్చారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన సంస్థ ప్రతినిధులను కోరారు.

**జువ్వలదిన్నె హార్బర్‌తో 25 వేల కుటుంబాలకు లబ్ధి**

రూ.288.80 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా ఇప్పటికే 25 వేల మత్స్యకార కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని మంత్రి వివరించారు. ఈ హార్బర్‌లో 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా నిలిపే సదుపాయంతో పాటు ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్‌లు, వేలం హాళ్లు, వలల మరమ్మతు యార్డులు వంటి ఆధునిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఏటా ఈ హార్బర్ ద్వారా 41 వేల టన్నుల చేపల దిగుబడి వస్తుందని, ఇది నెల్లూరు జిల్లా మత్స్య ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అంచనా వేశారు. తుపానుల సమయంలో మత్స్యకారులకు, వారి ఆస్తులకు ఈ హార్బర్ సురక్షిత ఆశ్రయంగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

**'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మా బలం**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి మూడు బలమైన కారణాలు ఉన్నాయని లోకేశ్ అన్నారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు గారి బ్రాండ్. ఆయన నాయకత్వం విశ్వసనీయతకు ప్రతీక. రెండోది, మా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'. ఇక్కడ పెట్టుబడి పెట్టాలని నిర్ణయిస్తే అది ప్రభుత్వ ప్రాజెక్టుగా మారి వేగంగా పూర్తవుతుంది. మూడోది, కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండటం. ఈ డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌తో అభివృద్ధి వేగంగా సాగుతోంది. 'నమో' అంటే నాయుడుజీ, మోదీజీల కలయిక" అని ఆయన వ్యాఖ్యానించారు. సాగర్ డిఫెన్స్ సంస్థకు భారత్ బయోటెక్ వంటి సంస్థలు మద్దతు ఇవ్వడం శుభపరిణామమని లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇంజనీర్లు, రోబోటిక్స్ నిపుణులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ఏ అవసరం వచ్చినా తాను ఒక వాట్సాప్ మెసేజ్ దూరంలో ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సాగర్ డిఫెన్స్ సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# 13 ఏళ్ల నరకయాతనకు సుప్రీం విముక్తి



సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కారుణ్య మరణాలు ఇటీవల పెరుగుతున్నాయి. కారణం ఏదైనా కారుణ్య మరణం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు. విచారణ తర్వాత చాలా వరకు తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే కొన్నింటిని మాత్రం కోర్టు కూడా అంగీకరిస్తోంది తాజాగా 13 ఏళ్లుగా కోమాలో ఉన్న 32 ఏళ్ల హరీశ్ రాణాకు సుప్రీంకోర్టు కారుణ్య మరణం అనుమతించడం భారత న్యాయ చరిత్రలో చారిత్రాత్మక సంఘటనగా నమోదైంది. అతడికి ప్రాణాధార చికిత్స వ్యవస్థలను తొలగించడానికి సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దేశంలో ఈ విధానానికి మొదటి సారి ఇచ్చిన అనుమతి.ఓ మనిషి కారుణ్య మరణానికి అనుమతినిచ్చింది. 12 సంవత్సరాలకు పైగా కోమాలో ఉన్న 31 ఏళ్ల వ్యక్తికి సుప్రీంకోర్టు బుధవారం పాసివ్ యుథనేషియా మంజూరు చేసింది. అతని కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించాలిన సుప్రీంకోర్టు ఆదేశించింది. పాసివ్ యుథనేషియా అనేది ఒక రోగిని ఉద్దేశపూర్వకంగా ప్రాణాలతో ఉంచడానికి అవసరమైన లైఫ్ సపోర్ట్. ఇతర చికిత్సను నిలిపివేయడం ద్వారా చనిపోవడానికి అనుమతించే ప్రక్రియ.ఘజియాబాద్‌కు చెందిన 31 ఏళ్ల హరీష్ రాణాకు దేశ అత్యున్నత న్యాయస్థానం నిష్క్రియాత్మక కారుణ్య మరణాన్ని మంజూరు చేసింది. తన కొడుకు మరణాన్ని కోరుతూ తండ్రి సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకున్నాడు. న్యాయమూర్తులు జెబి పార్దివాలా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.అనాయాస మరణం కోరుతూ దాఖలైన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ, జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "దేవుడు మనిషిని జీవితాన్ని అంగీకరిస్తున్నాడా లేదా అని అడగడు, జీవితాన్ని అతనే తీసుకోవాలి." అని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా మంచం పట్టిన 31 ఏళ్ల హరీష్ రాణాకు ఇప్పుడు కారుణ్య మరణం మంజూరు కానుంది. గౌరవప్రదమైన మరణ హక్కును గుర్తిస్తూ 2018 కామన్ కాజ్ నిర్ణయం తర్వాత కారుణ్య మరణం అనేది మొదటి న్యాయపరమైన నిర్ణయం. తన తీర్పును వెలువరించే ముందు, హరీష్ కోలుకునే అవకాశం లేదని తేల్చిన రెండు కోర్టు నియమించిన వైద్య బోర్డుల నివేదికలను ధర్మాసనం పరిశీలించింది.ఘజియాబాద్‌లోని రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివసించే హరీష్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం, అతను 12 సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాడు. అతనికి ద్రవ ఆహారం మాత్రమే ఇస్తున్నారు. 2013లో తన ఇంటి నాల్గవ అంతస్తు నుంచి పడిపోవడంతో హరీష్ రాణా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దశాబ్ద కాలంగా కోమాలో ఉన్నాడు. వైద్య చికిత్సను ఉపసంహరించుకునేలా హరీష్‌ను పాలియేటివ్ కేర్‌లో చేర్చాలని ధర్మాసనం ఎయిమ్స్ ను ఆదేశించింది. అతని గౌరవాన్ని కాపాడుకోవడానికి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ ఉపసంహరణ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.తీర్పు వెలువరించే ముందు హరీష్ రాణా తల్లిదండ్రులను కలవాలని సుప్రీంకోర్టు కోరిక వ్యక్తం చేసింది. ఢిల్లీకి చెందిన ఎయిమ్స్‌కు చెందిన సెకండరీ మెడికల్ బోర్డ్ ఆఫ్ డాక్టర్లు దాఖలు చేసిన హరీష్ రాణా మెడికల్ రిపోర్టుతో కూడిన నివేదికను చూసి, అది విచారకరమైన నివేదిక అని పేర్కొంది. రోగి పరిస్థితిని పరిశీలించిన తర్వాత, ప్రాథమిక వైద్య బోర్డు అతను కోలుకునే అవకాశం చాలా తక్కువ అని తేల్చి చెప్పింది. డిసెంబర్ 11న, ప్రాథమిక వైద్య బోర్డు నివేదిక ఆ వ్యక్తి పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించిందని సుప్రీంకోర్టు పేర్కొంది. 2023లో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, రోగికి కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించడంపై నిపుణుల అభిప్రాయాన్ని పొందడానికి ప్రాథమిక, ద్వితీయ మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడం తప్పనిసరి అయ్యింది. అరుణాకు కారుణ్య మరణం అనుమతించాలని జర్నలిస్ట్ పింకీ విరాణి సుప్రీంకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు చికిత్సను నిలిపివేసి సహజ మరణం (పాసివ్ యూతనేషియా) అనుమతించాలని నిర్ణయించింది, కానీ బాధితుడి తల్లిదండ్రులు, భాగస్వామి లేదా సన్నిహితుల అనుమతి తప్పనిసరిగా నిర్దేశించింది. 'నెక్సట్ ఫ్రెండ్'గా పింకీని నిరాకరించి, ఆసుపత్రి సిబ్బందిని సూరిగా నియమించింది, వారు చికిత్స నిలిపివేయడానికి ఒప్పుకోకపోవడంతో పిటిషన్ తిరస్కరించబడింది. నాలుగు దశాబ్దాలుగా జీవచ్ఛవం వల్ల ఉన్న అరుణా 2015లో న్యుమోనియాతో మరణించిందిఅరుణా కేసు ఆధారంగా 2018లో సుప్రీంకోర్టు 'గౌరవప్రద మరణం'ను ప్రాథమిక హక్కుగా గుర్తించి పాసివ్ యూతనేషియాను అధికారికంగా చట్టబద్ధం చేసింది. హరీశ్ రాణా (ఇంజినీరింగ్ విద్యార్థి) 2013లో చండీగఢ్ యూనివర్సిటీ హాస్టల్ నాలో అంతస్తు బాల్కనీ నుంచి పడిపోయి తలకు తీవ్ర గాయం కారణంగా 13 ఏళ్లు కోమాలో ఉన్నాడు. తల్లిదండ్రులు సుప్రీంకోర్టుకు అనేక సంవత్సరాలు పిటిషన్ చేసిన తరువాత, వైద్య నివేదికల ఆధారంగా మార్చి 2026లో చికిత్స తొలగించడానికి అనుమతించింది, ఇది అరుణా మార్గదర్శకాల ప్రకారం మొదటి సారిగా ఇచ్చిన తీర్పుప్రస్తుత కేసులో చికిత్స నిలిపివేత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తన నిర్ణయంలో పేర్కొంది. ప్రాథమిక , ద్వితీయ బోర్డులు నిలిపివేతను నిర్ధారించిన తర్వాత, కోర్టు జోక్యం అవసరం లేదు. ఇది మొదటిది కాబట్టి, ఈ విషయాన్ని కోర్టుకు సూచించడం సముచితంగా పరిగణించకూడదని ధర్మాసంన పేర్కొంది. రోగులకు చికిత్స నిలిపివేత ప్రక్రియ మానవీయంగా ఉండాలి, దీనికి ఒక క్రమబద్ధత అవసరమని సుప్రీంకోర్టు తెలిపింది.

# స్పీకర్ నిర్ణయం పై గుర్రు.. గుర్రు...

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

తెలంగాణ రాజకీయాల్లో నైతిక విలువలు ఇప్పుడు ఒక 'జోక్'గా మారిపోయాయి. ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పును గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ప్రలోభాలకో , వ్యక్తిగత ప్రయోజనాలకో తలొగ్గి పార్టీలు మారడం పరిపాటిగా మారింది. అయితే, ఈ ఫిరాయింపుల కంటే దారుణమైన విషయం ఏమి టంటే.. తాము పార్టీ మారలేదని, ఇంకా పాత పార్టీ లోనే ఉన్నామని ఆయా నాయకులు బుకాయించడం. ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాలను కప్పిపుచ్చుతూ ఆడుతున్న ఈ దేవతా వస్త్రాల నాటకం రాజకీయ పతనానికి పరాకాష్టగా నిలు స్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పదిమంది ఎమ్మెల్యేలు కండువా మార్చి కాంగ్రెస్‌లో చేరిన విషయం రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలుసు. వారు కాంగ్రెస్ వేదికలపై కనిపించారు, ప్రభుత్వ నిర్ణయాల్లో భాగస్వాములయ్యారు. రాజకీయంగా ఆ పార్టీ విజయం కోసం పని చేశారు. కానీ, సాంకేతిక అంశాలను సాకుగా చూపిస్తూ వారెవరూ పార్టీ మారలేదని స్పీకర్ కార్యాలయం ప్రకటించడం సామాన్య ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచి, కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్ వంటి వారు కూడా పార్టీ మారలేదని చెప్పడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిహసించడమేనన్న అభిప్రాయం సహ జంగానే వస్తోంది. చట్టంలోని లొసుగులను వాడుకుని



అనర్హత వేటు నుంచి తప్పించుకోవచ్చు కానీ, ప్రజా కోర్టులో ఎలా సమర్థించుకుంటారన్న ప్రశ్న వస్తోంది. ఈ ఫిరాయింపుల పర్వంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యవహారం మరో ఆసక్తికర మలుపు. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, స్థానిక నాయకత్వం నుంచి ఎదురైన తీవ్ర వ్యతిరేకత, పార్టీలో ఇమడలేక పోవడం వంటి కారణాలతో ఆయన మళ్లీ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక్క ఎమ్మెల్యే సమస్య మాత్రమే కాదు, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ , ఓటర్ల మనోభావాలను అధికార పార్టీ ఎంతలా విస్మరిస్తుందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. అనుకోవచ్చు. జగిత్యాలలోనూ సమస్య తీవ్రంగా ఉంది. ఫిరాయింపులు ఉన్న అన్ని చోట్లా ఇదే సమస్య. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ అనర్హత వేటు చట్టం ఉద్దేశం ఫిరాయింపులను అరికట్టడం. కానీ, నేటి రాజకీయాల్లో ఆ చట్టమే ఫిరాయింపుదారులకు రక్షణ కవచంగా మారుతోంది. మేము పార్టీ మారలేదు, కేవలం ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాం అనే సాకులు నైతికంగా పతనమైన నాయకత్వానికి నిదర్శనం. ధైర్యంగా పార్టీ మారినట్లు చెప్పుకోలేని స్థితిలో ఉన్న ఈ ప్రజాప్రతినిధులు, రేపు ఎలా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారనేది పెద్ద ప్రశ్న. తమ ఓటును వస్తువుగా మార్చి, అంగడిలో సరుకులా పార్టీలను మారుతున్న నేతలను ప్రజలు ఎల్లకాలం సహిస్తారని అనుకోవడం భ్రమ. చట్టం ముందు గెలిచినా, ప్రజల మనసుల్లో వీరు 'అనర్హులు'గానే ముద్ర పడిపోతున్నారు. గతంలో ఫిరాయింపులను ప్రోత్సహించిన పార్టీలు కాలక్రమేణా భారీ మూల్యాన్ని చెల్లించుకున్న చరిత్ర మన కళ్లముందే ఉంది. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న ఈ విలువల లేని రాజకీయం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది.

# పాదయాత్రకు పక్కా ప్లాన్

**విజయవాడ– సూర్య వాస్తవం**

వైఎస్ జగన్ పాదయాత్రకు గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఆయన 16 నెలల పాటు పాదయాత్ర చేశారు. ఈసారి మాత్రం 18 నుంచి 20 నెలల సమయం పట్టే అవకాశం ఉంది ఆయన పాదయాత్రకు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈ పాదయాత్ర మునుపటి మాదిరిగా కొనసాగే అవకాశం లేదు. ఎందుకంటే పాదయాత్ర అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. అందుకే ఈసారి ఒక ప్లాన్ చేస్తున్నారట. ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నారట. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న సమాచారం ఉంది. పాదయాత్ర చేసే సమయానికి పునర్విభజన అనేది ఒక కొలిక్కి రానుంది. తద్వారా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించనున్నారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా పాదయాత్ర బాధ్యతలను వారికి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. 2017లో పాదయాత్ర ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ప్లీనరీ నిర్వహించి పాదయాత్ర మొదలు పెడుతున్నట్లు ప్రకటన చేశారు. నవరత్నాలు ప్రకటించారు. పనిలో పనిగా వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి ప్రకటనలు ఉండవని తెలుస్తోంది. నేరుగా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించి పాదయాత్ర మొదలు పెడతారని తెలుస్తోంది. తద్వారా ముందుగానే టికెట్ల విషయంలో



క్లారిటీ ఇస్తే నేతలు బాగా కష్టపడుతారు అనేది ఒక అంచనాగా తెలుస్తోంది. అభ్యర్థులను ముందుగా ప్రకటించడం ద్వారా ఒక ఊపు తేవాలని చూస్తున్నారు. పైగా పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు ఉండకుండా చేయాలని భావిస్తున్నారు. 2023లో లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని సృష్టించారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పాదయాత్రలో మైకులను సైతం తీసుకుపోయారు. వాహనాలను సైతం పట్టుకుపోయారు. పోలీసుల రక్షణ లేకుండా పోయింది. చివరకు లోకేష్ పాదయాత్రను మరింత డామేజ్ చేసేందుకు సోషల్ మీడియా సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఎవరు టిడిపి నేతలు తెలుసుకోలేని పరిస్థితి అప్పట్లో పాదయాత్ర లో ఉండేది. దానిని తట్టుకొని పాదయాత్రను పూర్తి చేయగలిగారు లోకేష్. ఇప్పుడు కచ్చితంగా ఆ పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి సైతం ఉంటుంది. మరి ఆయన తట్టుకొని నిలబడగలరా అన్నది చూడాలి.కళ్ళముందు బలమైన అధికారపక్షం ఉంది. గతంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విడివిడిగా ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దారి పొడవునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులకు పార్టీ రంగులు వేసేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు గుర్తుగా వైసీపీ రంగులు వీరవిహారం చేశాయి. అయితే ఈసారి అది వర్కౌట్ కాదు. ఎందుకంటే ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి పెడుతుంది. కేంద్ర ప్రభుత్వం సైతం కలుగజేసుకుంటుంది. అటువంటి చర్యలను మూడు పార్టీలు అడ్డుకుంటాయి కూడా. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర పై అనేక రకాల సందేహాలు ఉన్నాయి. వీటికి తోడు అనేక పాత కేసులు తెరపైకి వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చాలా ఇబ్బందికరమే. మరి జగన్మోహన్ రెడ్డి ఎలా అధిగమిస్తారో చూడాలి.

# మెజారిటీ మంత్రులకు ఉద్వాసన..

## ఈ ఐదుగురిక ఛాన్స్..

**విజయవాడ – సూర్య వాస్తవం**

రాజకీయాలు అన్నాక రకరకాల రూమర్లు వస్తుంటాయి. ముఖ్యంగా సర్వే సంస్థలు కొన్ని అంచనాలు వెల్లడి స్తుంటాయి.. అయితే అలా ఫలితాలు విడుదల చేసిన సర్వే సంస్థల విశ్వసనీయత బట్టి అవి ఆధారపడి ఉంటాయి. నమ్మాలా వద్దా అనేది ఎదుటి వ్యక్తి నమ్మకం బట్టి ఉంటుంది. అయితే తాజాగా సర్వేలు నిర్వహించే రైజ్ సంస్థ నిర్వాహకుడు ప్రవీణ్ పుల్లట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగాదికి కానీ.. తరువాత కానీ మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతు న్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి ఓ ఐదుగురిని తీసు కోవడం ఖాయమని చెప్పుకొస్తున్నారు. ఆయన పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. విపరీతంగా వైరల్ అవుతుంది. 2024 జూన్ 4న ఫలితాలు వచ్చాయి. అదే నెల 12న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఓ 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. పవన్ కళ్యాణ్ కీలకమైన నాలుగు శాఖలకు మంత్రి బాధ్యతలు తీసుకోవడంతో పాటు డిప్యూటీ సీఎం హోదా కూడా తీసుకున్నారు.. అయితే ఖాళీగా ఉన్న



మంత్రి పదవి ఎమ్మెల్సీ నాగబాబుతో భర్తీ చేయను న్నారు. అదే సమయంలో కొత్తగా ఓ ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. ప్రవీణ్ పుల్లట ఇదే విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ బెందాళం అశోక్, పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వేమిరెడ్డి లను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసు కుంటారని డాక్టర్ ప్రవీణ్ పుల్లట వెల్లడించారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెందా ళం అశోక్ ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. సౌమ్యుడుగా పేరు ఉంది. ఈసారి ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని సమాచారం. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు శ్రీనివాస్. మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించిన చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. విస్తరణలో ఆయనకు తప్పకుండా ఛాన్స్ ఇస్తారని ప్రవీణ్ పుల్లట చెబుతున్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సైతం ఛాన్స్ ఉండనుంది. ఇప్పటికీ ఆయన సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పదవి చేపట్టారు. మరోవైపు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఛాన్స్ ఇస్తారని చెబుతున్నారు. ఆయన చంద్రబాబుతో పాటు లోకేష్ కు సన్నిహితుడు. పార్టీకి విలువైన సేవలు అందించారు. మరోవైపు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఛాన్స్ తప్పకుండా దక్కుతుందని చెబుతున్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు. ఎన్నికలకు ముందు తన భార్యతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రవీణ్ పుల్లట చెప్పుకొస్తున్నారు. గతంలో ఎన్నికలకు ముందు టిడిపి కూటమికి అనుకూలమైన ఫలితాలు ఇచ్చారు ప్రవీణ్ పుల్లట. అవి నిజమని తేలాయి. అందుకే ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి ఆయన మాటలు.

# ఎన్టీఆర్ స్మారక విగ్రహానికి విరాళం

## - ట్రినిటీ హాస్పిటల్ సహకారం



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని సీఎస్ తేజ సెంటర్ వద్ద ఏర్పాటు చేయనున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్మారక విగ్రహ నిర్మాణానికి ట్రినిటీ హాస్పిటల్ తరఫున రూ.1 లక్ష విరాళం అందజేశారు. ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆదవరం నాగురయ్య, హాస్పిటల్ వైద్యులు ఆదవరం సందీప్, ఆదవరం అనుదీప్‌లు ఈ మొత్తాన్ని నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అనేక పథకాలను ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి సామాన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడిగా ఎన్టీఆర్ గుర్తింపు పొందారని అన్నారు. అటువంటి మహానేతకు స్మారకంగా నాయుడుపేటలో విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఆ కార్యక్రమానికి తమ వంతు సహకారంగా విరాళం అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసే విధంగా ఈ విగ్రహం నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వజ్రప్రహార్ - కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

## - చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**తొండూరు - సూర్య వాస్తవం :** కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని తొండూరు పి.ఎస్ పరిధిలోని ఇనగలూరు గ్రామంలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా పులివెందుల డి.ఎస్.పీ మురళి పర్యవేక్షణలో పులివెందుల రూరల్ సి.ఐ సీతారామిరెడ్డి, పులివెందుల అర్బన్ సి.ఐ శ్రీరాం, ఆర్కే వ్యాలీ సి.ఐ శంకర్ రెడ్డి అధ్వర్యంలో గురువారం తెల్లవరుజామున కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించి సరైన రికార్డులు లేని 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా తమ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచార మివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొండూరు ఎస్.ఐ ఘన మద్దిలేటి, పులివెందుల అర్బన్ ఎస్.ఐ లు మధుసూదన్ రెడ్డి, తిమోతి, వేంపల్లి ఎస్.ఐ లు తయార్ హుస్సేన్, చక్రాయపేట ఎస్.ఐ చంద్రశేఖర్, వేముల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.నరకానికి రా'దారులు'

# బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వ హెచ్‌పివి టీకా



**వేముల - సూర్య వాస్తవం:** బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్. పి.వి టీకాను వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శరణ్య, అఫ్రీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శరణ్య మాట్లాడుతూ స్త్రీల లో వచ్చే గర్భశయ ముఖద్వార కాన్సర్ (సర్వాయికల్ కాన్సర్) నివారణకు అవసరమైన టీకాలు గురువారం నుండీ 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలకు అందరికి ఈ టీకాలు అందించడం జరుగుతుందని తల్లిదండ్రులు అందురు ఈ అవకాశంను ఉపయోగించుకొని తమ పిల్లలకు ఈ టీకా ను వేయించాలని తెలియజేశారు. ఈ కార్య క్రమాన్ని 3 నెలల పాటు నిర్ణీత రోజుల్లో పిహెచ్‌సి వేములలో మాత్రమే నిర్వహించడం జరుగుతుంది. ఈ టీకా కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాజామోనుద్దీన్ పర్యవేక్షించి, పిల్లలకు టీకా సర్టిఫికెట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యథేచ్ఛగా గ్యాస్ ఏజెన్సీదారుల అక్రమ కార్యకలాపాలు

- సందిట్లో సడేమియాగా హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ నిర్వాకం
- కృత్రిమ గ్యాస్ కొరత పేరుతో అధిక వసూళ్లు
- అక్రమ మార్గాల్లో ఆరితేరిన డెలివరీ వర్కర్లు




**పులివెందుల - సూర్య వాస్తవం :** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంతో భారత్ లో ఇంధన కొరత నెలకొన్న నేపథ్యంలో సందిట్లో సడేమియాగా పులివెందులలోని హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తుండగా, అక్రమ మార్గాలలో డెలివరీ బాయ్స్ ఆరితేరి ఆదాయాలను ఆర్జిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ముడిచమురు నౌకల రాకపోకలకు సంబంధించి అంతరాయం ఏర్పడగా ప్రధాన నగరాల్లో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడినప్పటికీ పరిస్థితులను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తగు చర్యల్లో భాగంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను తగ్గించి గృహ వినియోగాలకే ప్రాధాన్యతనివ్వగా, ఎల్పిజి ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ రిఫైనరీలను ఆదేశించగా దేశీయ ఇంధన అవసరాలకు ఇబ్బంది కలగకుండా అనేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయి అయితే పరి స్థితులను తమ ఆదాయాలను పెంచుకునేందుకు అక్రమ మార్గాలను అన్వేషణలో భాగంగా పులి వెందులలోని హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ కృత్రిమ కొరతను సృష్టించి అవసరమైన వారికి అధిక మొత్తంలో వసూలు చేసి సిలిండర్లను అప్పజెబుతుండగా, అక్రమ మార్గాలకు కేంద్ర బిందువులైన డెలివరీ బాయ్స్ బుకింగ్ చేసుకున్నటువంటి గృహ వినియోగదారులకు సిలిండర్లను పంపిణీ చేయకుండా అధిక ధరలకు కమర్షియల్ వినియో గదారులకు అమ్మకాలు చేస్తుండడం, గ్రహించి వినియో గదారులు పులివెందులలోని హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఆందోళన చేపట్టారు. సబ్సిడీ సిలిండర్ల పేరుతో కొన్నింటిని వారి గుప్పిట్లో పెట్టుకుని ఓటీపీలు అవసరం లేకుండానే సిలిండర్లను డెలివరీ చేసినట్లు నమోదు చేయడం, సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీ ముందు వినియోగదారులు పడికాబులు కాస్తున్నప్పటికీ సరైన సమాధానం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గతంలో ఇదే గ్యాస్ ఏజెన్సీ పై అనేక ఫిర్యాదులు అందించినప్పటికీ అధికారులు ఏ చర్యలు తీసుకోకపోవడం కారణంగానే నేడు ఈ గ్యాస్ ఏజెన్సీ దారులు యదేచ్ఛగా తమ అక్రమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని దయచేసి ఇప్పటికైనా అధికారులు ఈ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలను అదుపు చేసి వినియోగదారుల మన్ననలు పొందాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

## - నెల్లూరు జిల్లా పర్యటనకు చేరుకున్న మంత్రిని ఆత్మీయంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**పెళ్లకూరు- సూర్య వాస్తవం:** నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం రేణిగుంట విమానాశ్రయానికి చేరు కున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి నారా లోకేష్‌తో కొద్దిసేపు మాట్లాడి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను వివరించినట్లు తెలిసింది. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జిల్లాలో విద్య, ఐటీ రంగాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశమై చర్చించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**ఉరవకొండ - సూర్య వాస్తవం :** ఉరవకొండ కేజీబీవీ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 40, ఎంపిఫ్ డబ్ల్యూఏఎఫ్‌లో 40 సీట్ల ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తు న్నామని కళాశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. నేటి నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రత్యేక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కళాశాలకు వచ్చి సంప్రదించవచ్చునని అన్నారు.

# వివాహ వేడుకల్లో వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం కోవరం గుంట్ల పల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ గజ్జల రాజేశ్వరి రెడ్డి కుమారుడు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి హాజరై నూతన వధూవరులైన ఉమేష్ కుమార్ రెడ్డి త్రివేణి లను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, విద్యార్థి విభాగం జస్వంత్ రెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మరియు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో పలువురి భేటీ





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో పలువురు నేతలు ప్రజలు సమావేశం అయ్యారు. ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినతులను మంత్రి స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం శాఖకు సంబంధించిన పలు పరిపాలనా విధులను మంత్రి సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.

# పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన సిద్దప్ప (65) అనే వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఇంటి నుంచి వెళ్లిపోయిన సిద్దప్ప, ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. కనిపించక పోయేసరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిన్నహోతూరు రోడ్డు సమీపంలో మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. అది సిద్దప్ప మృతదేహంగా పోలీసులు గుర్తించారు. అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. సిద్దప్ప కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆత్మహత్య గల కారణాలని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ఉప్పు సత్యాగ్రహం ఉద్యమ దినోత్సవం

## - ప్రిన్సిపాల్ నాగేంద్ర



**వేంపల్లె - సూర్య వాస్తవం:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చినట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. గురువారం కళాశాలలో ఆ ఉద్యమ స్ఫూర్తి పట్ల అవగాహన కల్పించారు. చరిత్ర అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం ఉద్యమం చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. భారతీయుల్లో జాతీయ భావాన్ని, ఐక్యతను, బ్రిటిష్ పాలన పట్ల వ్యతిరేకత పెంచేందుకు దోహద పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు డా.నాగలక్ష్మిదేవి, మాధవరావు, సుధాకర్, ప్రసాద్, పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేదల గృహ కల సాకారం

- 17న సీఎం చేతుల మీదుగా టిడ్కో ఇళ్లు పంపిణీ
- సీఎం పర్యటన నేపథ్యంలో నేతలతో ఎమ్మెల్యే సన్నాహక సమావేశం
- సీఎం పర్యటన విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు



**నాయుడుపేట- సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సమీక్ష నిర్వహించారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గానికి చెందిన రాజకీయ నాయకులు, పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట శ్రీనివాస కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ఈ నెల 17న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలకు అన్ని సదుపాయాలతో కూడిన ఇళ్లను అందించడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. సీఎం పర్యటనను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా జనసమీకరణ విషయంలో ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు. సీఎం పర్యటన సందర్భంగా నిర్వహించనున్న టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ద్వారా అనేక పేద కుటుంబాలకు శాశ్వత నివాసం లభించనుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంకల్పాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, పార్థసారథి, నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు కె. అశోక్ కుమార్ రెడ్డి, కురుగొండ పీఏసీఎస్ చైర్పర్సన్ డాక్టర్ దారా అంకయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షులు పి. రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గోను జకరయ్య, తిరుమూరు సుధాకర్ రెడ్డి, సంచి కృష్ణయ్య, గుణ్ణం మధు సూదన్ రెడ్డి, కరీం భాయి చెంచయ్య, నానబాల సుబ్బా రావు, మైలారి రాజశేఖర్, పసల గంగా ప్రసాద్, కాపు లూరు చక్రపాణి, చెందేటి సుజాత, పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ, బల్లి ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

- జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని డీఆర్వో మధుసూదన్ రావు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిపై జిల్లా రెవెన్యూ అధికారి సమగ్ర సమీక్ష నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం మదనపల్లి కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాలో పనిచేస్తున్న ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు, సివిల్ సప్లైస్ విభాగానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్లతో గ్యాస్ సిలిండర్ల సరఫరా, నిల్వలు, డెలివరీ విధానం వంటి అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు అవసరమైన సిలిండర్లు చిత్తూరు, కడప, అనంతపురం డిపోల నుండి నిరంతరంగా సరఫరా అవుతున్నాయని తెలిపారు. గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలు తమ గ్యాస్ సిలిండర్లను సాధారణంగా ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా లేదా గ్యాస్ కంపెనీలకు సంబంధించిన ఆన్‌లైన్ యాప్‌లు, ఇతర డిజిటల్ వేదికల ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసిన సిలిండర్లు సాధారణంగా మరుసటి రోజే వినియోగదారులకు డెలివరీ అవుతున్నాయని చెప్పారు. గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతున్నందున ప్రజలు అనవసరంగా ఒకేసారి ఎక్కువ సిలిండర్లు బుక్ చేసుకోవడం లేదా నిల్వ చేసు కోవడం అవసరం లేదని సూచించారు. ఇటీవల అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఉన్నాయని పేర్కొంటూ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే విధంగా సోషల్ మీడియాలో కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని తెలిపారు. ఇటువంటి వార్తలకు ఎటువంటి ఆధారం లేదని స్పష్టం చేస్తూ, ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు. జిల్లా పరిపాలన గ్యాస్ సరఫరా వ్యవస్థపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు మరియు డిస్ట్రిబ్యూటర్లు కూడా ప్రజలకు సకాలంలో సిలిండర్లు అందించే విధంగా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిగా సాధారణ స్థితిలో కొనసాగుతోందని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పరిపాలన స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మకుండా, అవసరానికి అనుగుణంగా సాధారణంగా గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సిఎస్‌డిటిలు, ఆర్ఐ బాలాజీ, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 14వ బెటాలియన్‌లో వెల్లివిరిసిన మత సామరస్యం

- మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు
- 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని అనంతపురం జంతూలూరు లోని స్థానిక 14వ బెటాలియన్ లో బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మత సామరస్యం వెల్లివిరిసేలా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు, ముస్లిం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కమాండెంట్ ప్రభు కుమార్ మాట్లాడుతూ.... రంజాన్ పండుగ క్రమ శిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని... ఇఫ్తార్ విందులు మత కలహాలను దూరం చేసి కుల మతాలు అతీతంగా అందరిని ఒకటిగా నిలుపుతాయని అయన పేర్కొన్నారు. అనంతరం ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో 14వ బేటాలియన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం లకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. పెద్దయ్య మాట్లాడుతూ....సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.







# నీటి సమస్యల పరిష్కరించేందుకు ప్రతి అధికారి పనిచేయాలి

- శ్రీ రామిరెడ్డి సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించాలి
- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడండి
- అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు



**రాయదుర్గం - సూర్య వాస్తవం:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసు కోవాలని ఆయా శాఖల ఇంజ నీర్లు, అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం సాయంత్రం గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎంపీడీవోలు, మున్సిపల్, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో ముందస్తు ప్రణాళికతో మంచినీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పల్లెల్లో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లతో పాటు శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి తాగునీటి పరిస్థితిపై సమీక్షించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉందో ముందే గుర్తించి అవసరమైన పనులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల బోర్ల మరమ్మతు, కొత్త బోర్ల ఏర్పాటు, మోటర్ల కొనుగోలుకు రూ.93 లక్షలు అవసరం అవుతుందని అధికారులు ప్రతిపాదించారు. రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మరో రూ.55 లక్షలు అవసరమని మున్సిపల్ అధికారులు నివేదించారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలో 114 జనావాసాలకు తాగునీరు అందిస్తున్న శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నిర్వహణపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. నిర్వహణకు ఎంత నిధులు అవసరమో అంచనా వేసి రెండు, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, డీ.ఈ. సురేష్, ఆర్.డబ్ల్యూ.ఎస్, డి.ఈ. రామారావు, అయిదు మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు సన్నాహాలు వేగవంతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**గుత్తి - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుత్తి కోట ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 14,15 తేదీలలో నిర్వహించనున్న గుత్తి కోట ఉత్సవాలు 2026 సందర్భంగా గురువారం సాయంత్రం ఆయన వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జా యింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉత్స వాలు శనివారం,ఆదివారం రెండు రోజుల పాటు జరుగనున్న నేపథ్యం లో ఎలాంటి సమస్యలు తలెత్తకుం డా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఏర్పా ట్లకు చాలా తక్కువ సమయం మా త్రమే ఉన్నందున అధికారులు సమ న్వయంతో పని చేయాలనిఅన్నారు. ఉత్సవాలు నిర్వహించే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో వేదిక, స్టాల్స్ వంటి ఏర్పా ట్లు రేపటి లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ ద్వారా అప్రోచ్ రోడ్లలో బిటి ప్యాచ్ వర్క్ పూర్తి చేయడంతో పాటు గ్రౌండ్ శుభ్రపరిచే పనులు చేపట్టాలని సూ చించారు. తాగునీటి సరఫరా,టా యిలెట్ల ఏర్పాట్లను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమయానికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. స్టాల్స్, పార్కింగ్ ప్రాంతాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని,విఐపీ మరియు సాధార ణ పార్కింగ్ ప్రాంతాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని సూచించారు. శానిటేషన్, జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు కూడా పూర్తి చేయాలని చెప్పారు. స్టేజ్ నిర్మాణం పూర్తి చేసి సాంస్కృతిక కార్యక్రమాలకు సంబం ధించిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని తెలిపారు. ఎగ్జిబిషన్ స్టాల్స్,ఫుడ్ స్టాల్స్ ఏర్పా టు చేయడంతో పాటు ప్రజల భాగ స్వామ్యం పెరగేందుకు గ్రామాల్లో ప్ర చారం చేపట్టాలని సూచించారు. హె రిటేజ్ వాక్ నిర్వహణకు అవసరమై న ఏర్పాట్లు కూడా చేయాలని తెలి పారు. అనంతపురము జిల్లాలో నెల కొన్న గుత్తి కోట చారిత్రక ప్రాధాన్యత ను ప్రజలకు తెలియజేయడమే ఉ త్సవాల ముఖ్య ఉద్దేశమని అన్నా రు. ఉత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు గుత్తి కోటపై వ్యాసరచ న, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వ హించాలని సూచించారు. పెద్ద సం ఖ్యలో ప్రజలు వచ్చే అవకాశము న్నందున భద్రత, ట్రాఫిక్ నియంత్ర ణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏ ర్పాటు చేసి 108 అంబులెన్స్ సేవల ను సిద్ధంగా ఉంచాలని, అవసరమై న మందులు అందుబాటులో ఉం డేలా చూడాలని ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో డీ.ఆర్ఓ ఏ.మలో ల,జిల్లా టూరిజం అధికారి జయకు మార్ బాబు,గుంతకల్లు ఆర్డీవో ఆర్బీ ఎస్‌కే శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల జి ల్లా,మండల అధికారులు పాల్గొన్నా రు

# రూర్బన్ పంచాయతీలలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**- వైసీపీ టీడీపీలది లాలూచీ కుస్తీ**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మున్సిపాలిటీలు తరహాలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు పదివేలకు పైగా జనాభా వుండి, కోటి రూపాయలకు పైగా ఆదాయం ఉన్న 359 గ్రామపంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది కూటమి ప్రభుత్వ వాలకం అని తులసి రెడ్డి అన్నారు.ఇప్పటికే ఉన్న మునిసిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పన,నిర్వహణ అధ్వాన్నంగా ఉంది.ఈ నేపథ్యంలో అదనంగా 359 గ్రామపంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ గడ్డి కోసం అన్నట్లు ఉంది కూటమి ప్రభుత్వ వైఖరి అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.ప్రభుత్వ వాలకం చూస్తా ఉంటే రాబోవు రోజుల్లో ఈ 359 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసే పన్నాగం కనిపిస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 359 రూర్బన్ పంచాయతీలలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

**వైసీపీ టీడీపీలది లాలూచీ కుస్తీ**

వైసీపీ టీడీపీలది నిజమైన కుస్తీ కాదని, ఇది లాలూచీ కుస్తీ అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ అన్నట్టుగా ఉంది ఈ రెండు పార్టీల వ్యవహారం అన్నారు నిన్న లోక్ సభలో స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా వైకాపా పార్టీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏకు మద్దతు ఇవ్వడం గమనార్హం. ఈ రెండు పార్టీల లాలూచీ కుస్తీని ప్రజలు గ్రహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో బి అంటే బాబు,జె అంటే జగన్,పి అంటే పవన్ అనే విధంగా బిజెపి,టిడిపి,వైకాపా, జనసేన పార్టీలు ప్రవర్తిస్తున్నాయని మరొకసారి తేటతెల్లమైందని తులసి రెడ్డి అన్నారు. బిజెపి చేతిలో వైకాపా, టిడిపి, జనసేన పార్టీలు కీలుబొమ్మలని రుజువైంది అన్నారు. వైకాపాకు, టిడిపికి జనసేనకు ప్రజలు వేసే ఓట్లు ఆ పార్టీలకు వేసినట్లు కాదని బిజెపికి వేసినట్లే అని ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

# పులివెందుల సమస్యల కోసం కృషి చేయండి

**- మంత్రి నారాయణని కలిసిన బీటెక్ రవి**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పులివెందుల టీడీపీ ఇన్ఛార్జ్ బీటెక్ రవి గురువారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారాయణ నిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ప్రధానంగా పులివెందుల నియోజకవర్గ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బీటెక్ రవి వినతులపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. పులివెందుల నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని, సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రాజారెడ్డి కాలనీ రింగ్ రోడ్డులో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ప్రొద్దుటూరు నుండి పులివెందుల పార్నపల్లి రింగ్ రోడ్డు మార్గాన చిన్న కూడా గ్రామానికి పేడ ఎరువు తీసుకెళ్తూ ఉండగా అదుపుతప్పి రాజారెడ్డి కాలనీ రింగ్ రోడ్లో ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ రింగ్ రోడ్డు మార్గంలో వాహనాలు వేగంగా వెళుతూ ఉంటాయని స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం కూడా ఒక కారణమని, అంతేకాకుండా చిన్న పిల్లలు స్కూల్ పిల్లలు రోడ్లు అటువైపు ఇటువైపు వెళుతుంటారని, వాహనాలు అతివేగంగా వెళ్లకుండా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్లు వేస్తే మంచిదని వాపోతున్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాక్టర్ బోల్తా ప్రమాదాన్ని విచారించడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని స్థానికులు తెలిపారు.

# పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి

**- బీజేపీ గోవర్ధన్ నాయుడు**



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని పత్తికొండ బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో పత్తికొండ బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణం నరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ.... పత్తికొండ మరియు పరిసర గ్రామాల విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాలిటెక్నిక్ విద్యను కొనసాగించడం లో కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత 2014 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అప్పటి పత్తికొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్దలు కెఈ కృష్ణమూర్తి ఉప ముఖ్యమంత్రి హోదాలో పత్తికొండకు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషిచేసి కళాశాలకు అవసరమైన స్థలాన్ని సేకరించే విధంగా ప్రయత్నాలు చేసి ఆదేశాలు తీసుకువచ్చారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం ఎందుకో ఈ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు విషయంలో నాన్చుడి ధోరణి అవలంబిస్తూ అక్కడికే రద్దు చేశారు. ఇటీవల 2026 పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష(పాలిసెట్)ను పత్తికొండలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు అనుమతి వచ్చిందని ఆదోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలీసెట్-2026 కో-ఆర్డినేటర్ డా. సి. చిన్నపరెడ్డి తెలిపారు. ఎంట్రెన్స్ పరీక్షకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం స్వాగతించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు.

అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పత్తికొండలోనే శాశ్వతంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పత్తికొండ ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు గెలిచిన తర్వాత ఏబీవీపీ విద్యార్థి సంఘశీ నాయకులు, బిజెపి నాయకులు కలిసి విన్నవించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంబాబు కూడా సానుకూలంగా స్పందించి ఇక్కడి పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని, పూర్తి వెనుకబడి ప్రాంతమైన పత్తికొండను విద్యానిలయంగా మార్చేందుకు కృషి చేస్తానని, ఖచ్చితంగా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయించి కళాశాల ఏర్పాటును చేపడుతామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్స్ పునా మల్లికార్జున, దండి మల్లికార్జున, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి హోసూరు బ్రహ్మయ్య, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బొగ్గులచావిడి రామాంజనేయులు, బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సిసి రంగన్న, మండల ప్రధాన కార్యదర్శి మాలేకర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సీనియర్ నాయకులు రమేష్ బాబుకు పరామర్శ



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం గత నెల 23వతేది హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న మిత్రుడు సీపీఐ, సీనియర్ నాయకులు కామ్రేడ్ రమేష్ బాబుని గురువారం ఉదయం గుత్తి, ఆర్ఎస్లో ఉన్న తన నివాసానికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగ దీష్, గుత్తి పట్టణ కార్యదర్శి, రాజుయదవ్, సీనియర్ నాయకులు, డ్యానీయల్, రామకృష్ణ, టీమ్.బాషా తదితరులు వెళ్లి రమేష్ బాబుని పరామర్శించారు.

# ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

# ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం నమ్మకం వైసీపీ





**వేముల - సూర్య వాస్తవం:** మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం వైసిపి పార్టీ అని వేముల మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా వేముల మండలంలోని స్థానిక వేముల పార్టీ కార్యాలయం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. తధా అనంతరం వేముల మండలం కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, జడ్పీ టీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణరెడ్డి, ఎంపీపీ, వెంకట నారాయణ వైఎస్ఆర్సీపీ జెండా ఎగురవేశారు. నాగేళ్లసాంబశివరెడ్డి మాట్లాడుతూ... పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గత 15 సంవత్సరాలుగా పార్టీ ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ప్రజల కోసం సేవలందించింది. ముఖ్యమంత్రిగా ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసింది కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేముల గ్రామ కమిటీ అధ్యక్షుడు పేర్ల రామసుబ్బారెడ్డి,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర, బస్ సుబ్బారెడ్డి,ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి,వెంకట రామిరెడ్డి, వేమ నారాయణ రెడ్డి, గండి నాగభూషణం, నారు బోయిన రాధాకృష్ణయ్య, యర్రగొర్ల చలపతి, చిట్టి పోయిన శ్రీధర్, కొవ్వూరు గంగాధర, మధర్ వల్లి, మండి మాఫీరా, వైయస్ సర్పంచ్ జెర్మియా, మధుసూదన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి పేరం గంగిరెడ్డి,జొల్లు సాంబ శివరెడ్డి, చెల్లుబోయిన రెడ్డయ్య, వడ్డారుపు నారాయ ణస్వామి, చందా రమేష్ రెడ్డి సుదర్శన్ రెడ్డి,రాఘవ రెడ్డి, గాలి శ్రీనివాసులు, నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి, సోషల్ మీడియా సుభాష్ రెడ్డి, సోహెల్, ఇమామ్ భాష, మూస్కిన్ వల్లి, బ్రహ్మం, ఇమ్రాన్, నాని(కొడాలి), నారు బోయిన ఆంజనేయులు, గండి నారాయణస్వామి, మండల ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డి, నరుబోయిన గంగాధర యాదవ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్పిటిసి



**వేంపల్లి - సూర్య వాస్తవం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వేంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో చలివేంద్రం కార్యక్రమాన్ని బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబులరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునీర్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రహమతుల్లా ఖాన్లు హాజరై చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహూర్తి తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండలం నాయకులు తాళ్లపల్లె గ్రామ పంచాయతీ వైసీపీ నాయకులు రాంప్రసాద్, విశ్వనాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, గంగన్న, నాగేష్, భాస్కర్, వెంకటసుబ్బయ్య, గురివిరెడ్డి, శ్రీనివాసులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




## 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి

# 'కాలరే ఎత్తరా' సాంగ్ విడుదల

'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రతి పాట, టీజర్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకున్నాయి. ఆ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ తాజాగా చిత్రబందం మూడో గీతం 'కాలరే ఎత్తరా'ను విడుదల చేసింది. గురువారం సాయంత్రం అభిమానుల కోలాహలం నడుమ హైదరాబాద్ లోని మైత్రి విమల్ థియేటర్ లో ఈ గీతావిష్కరణ వేడుక వైభవంగా జరిగింది.

'కాలరే ఎత్తరా' పాట విడుదలతో సినిమాపై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. భారీ స్థాయిలో రూపొందించిన ఈ పాటలో భారీ సెట్‌లు, కట్టిపడేసే విజువల్స్, అద్భుతమైన ఎనర్జీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ తన ప్రత్యేకమైన స్టైల్, ఎనర్జీ, డ్యాన్స్ స్టెప్పులతో తెరపై వెలుగులు నింపారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన సంగీతం, రామ్ మిర్యాల ఉత్సాహభరితమైన గానం, కాసర్ల శ్యామ్ శక్తివంతమైన సాహిత్యం కలిసి.. సినిమా యొక్క మాస్ అప్పీల్‌ను ప్రతిబింబించేలా గొప్పగా ఉంది ఈ గీతం.

ఈ సినిమా మార్చి 14వ తేదీన ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేయనుంది చిత్రబందం. అనంతరం మార్చి 15వ తేదీన భారీ ప్రీ-రిలీజ్ మార్చి 19వ తేదీన 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్లలో అడుగుపెట్టనుంది.

# 'డెకాయిట్' ముచ్చట్లు



అడివి శేష్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'డెకాయిట్'. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. తాజాగా జరిగిన ప్రెస్ మీట్‌లో ఈ సినిమా గురించి అడివి శేష్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ సినిమాలో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన ఈ ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారనేదానిపై కూడా శేష్ మాట్లాడారు. 'నాగ చైతన్య వివాహ వేడుకలో అనురాగ్ కశ్యప్‌ను కలిసినప్పుడు ఈ చిత్ర కథను వినిపించాం. కథలోని ఎమోషన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆయనకు నచ్చడంతో వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగల్ ఇచ్చారు. దాదాపు 149 రోజుల పాటు ఈ సినిమాకు షూటింగ్ నిర్వహించాం. విడిపోయిన ఇద్దరు ప్రేమికుల జీవితాల చుట్టూ తిరిగే థ్రిల్లింగ్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రూపొందింది' అని శేష్ వివరించారు. ఈ సినిమాలో హలో బ్రదర్ చిత్రంలోని సూపర్ హిట్ పాట 'కన్నెపిట్టరో కన్ను కొట్టరో ..' పాటను రీమిక్స్ చేయడం కూడా చర్చనీయాంశమైంది. ఈ అంశంపై నిర్మాత సుప్రియ యార్లగడ్డ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'ఆ పాట హక్కులు ఆదిత్య మ్యూజిక్ వద్ద ఉన్నాయి. వారివద్ద నుంచి అధికారికంగా అనుమతి తీసుకుని మేము రీమిక్స్ చేశాం. అలాగే కోటి గారిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడాం. ప్రస్తుతం ఆ వివాదం సద్దుమణిగింది. ఈ పాటను సంగీత దర్శకుడు గ్యాని అద్భుతంగా రీమిక్స్ చేశారు. అది సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంద'ని ఆమె వెల్లడించారు.

# "యూత్" మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్



కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ మూవీ "యూత్". ఈ చిత్రాన్ని ఇదే పేరుతో ఈ2సీ బ్యానర్ పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు హౌస్ ఫుల్ వినీత్, సందీప్. ఈ చిత్రానికి కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహించారు. త్వరలోనే "యూత్" మూవీ తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో కిరణ్ అబ్బవరం లాంఛ్ చేశారు. "యూత్"మూవీని తెలుగులోకి తీసుకొస్తున్న వినీత్, సందీప్ కిరణ్ అబ్బవరంతో చాలాకాలంగా ట్రావెల్ చేస్తున్నారు. కిరణ్ వారికి సపోర్ట్ గా నిలుస్తూ ఈ మూవీని ప్రమోట్ చేస్తున్నారు. "యూత్" ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లా అనిపిస్తోంది. మలయాళ బ్లాక్ బస్టర్ ప్రేమలు తెలుగులోనూ ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇలాంటి తరహా కంటెంట్ తోనే వచ్చిన లిటిల్ హార్ట్స్ కూడా పెద్ద సక్సెస్ దక్కించుకుంది. ఇప్పుడు తెలుగు ఆడియెన్స్ కు కావాల్సిన యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్ లో వస్తున్న "యూత్" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే అలాంటి వైబ్స్ క్రియేట్ చేస్తోంది.





# హైజంప్‌లో క్లీన్‌స్వీప్

### మహిళల 100మీ., 1500మీ., డిస్కస్ త్రో విభాగాల్లో పసిడి
### 16 స్వర్ణ పతకాలతో టాప్‌లో భారత్
### ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిలో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. తొలిరోజు భారత్‌కు రెండు స్వర్ణపతకాలతో సహా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఫైనల్‌కు చేరి పతకాలు ఖాయం చేశారు. తొలిరోజు పోటీల్లో భాగంగా గురువారం జరిగిన హైజంప్‌లో భారత పారా అథ్లెట్లు పతకాలన్నీ సాధించి క్లీన్‌స్వీప్ చేశారు. పురుషుల హైజంప్ టి-42లో సైలేష్(1.84మీ.) స్వర్ణ పతకం కైవసం చేసుకోగా.. రామ్‌సింగ్ భారు(1.65మీ.), లోకేశ్ మాత్రా (1.60మీ.) రజత కాంస్య పతకాలను సాధించారు. హైజంప్ టి-44 విభాగంలో ప్రవీన్ కుమార్ స్వర్ణ పతకంతో సత్తా చాటాడు. 1.96మీ. జంప్ చేసి అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా.. ఉన్ని రేణు (1.86మీ.), బంటి (1.83మీ.) రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఇక మహిళల 100మీ. టి-35/టి-37 విభాగంలో ప్రీతిపాల్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆమె 14.46సెకన్లలో గమ్యానికి చేరి ప్రథమస్థానంలో నిలువగా.. రష్యాకు చెందిన మార్గరిటా 16.25 సెకన్లు రెండో స్థానంతో రజత పతకం, కరినా మఘల్కాయా 17.38సెకన్లలో గమ్యానికి చేరి మూడో స్థానంతో కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల డిస్కస్ త్రో లోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విభాగంలో మూడు పతకాలూ భారత ఆథ్లెట్లకే దక్కాయి. ఎఫ్-11/ఎఫ్-12 విభాగంలో మోను 34.30మీ. త్రో చేసి ప్రథమ స్థానంలో నిలువగా.. ప్రవీణ్ శర్మ(32.90మీ.), సంజరు రెడ్డి నీలమ్ (30.15మీ.) రెండు, మూడు స్థానాలతో పతకాలను సాధించారు. ఇక పురుషుల డిస్కస్ త్రో ఎఫ్-37లో రిషి రాజ్, మహిళల 1500మీ. టి-11/టి-12లో సౌమ్య 5నిమిషాల 18:94సెకన్లు గమ్యానికి చేరి భారత్‌కు స్వర్ణ పతకాలను అందించారు.

ఇక పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-43, ఎఫ్-44, ఎఫ్-45 విభాగాల్లో పారిస్ పారా ఒలింపిక్స్ ఛాంపియన్ సుమిత్ అంటిల్ స్వర్ణ పతకంతో మెరిసాడు. గురువారం జరిగిన ఫైనల్లో సుమిత్ 69.25మీ. విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఇక పుష్పేంద్ర సింగ్(56.91మీ.), పూనమ్ రామ్(49.48మీ.) రజత, కాంస్య పతకాలను సాధించారు. దీంతో ఈ విభాగంలోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. దీంతో రెండోరోజు పోటీలు ముగిసేసరికి భారత్ 16స్వర్ణాలతో పాటు 43పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# జాతీయ జెండాను అవమానించాడని హార్దిక్ పాండ్యాపై ఫిర్యాదు

పుణె: టీ20 ప్రపంచకప్ విజయోత్సవాల నేపథ్యంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాపై జాతీయ జెండాను అవమానించాడంటూ ఫిర్యాదు నమోదైంది. మహారాష్ట్రలోని పుణెలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాది వాజిద్ ఖాన్ ఫిర్యాదు చేశారు. న్యూజిలాండ్‌పై జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు విజయం సాధించిన తర్వాత పాండ్యా జాతీయ జెండాను తన శరీరం చుట్టూ చుట్టుకుని మైదానంలో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. జాతీయ జెండా గౌరవాన్ని కాపాడటం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది కోరారు. మ్యాచ్ అనంతరం పాండ్యా మరియు అతని భాగస్వామి మహికా శర్మ సంబరాలు చేసుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. వీడియోలో ఇద్దరూ డ్యాన్స్ చేయడం, సెల్ఫీలు తీసుకోవడం, ఒకరికి ఒకరు ముద్దు పెట్టుకోవడం వంటి దృశ్యాలు కనిపించాయి. ఈ వీడియో వెలుగులోకి వచ్చిన తరువాతే ఫిర్యాదు నమోదు చేయాలని న్యాయవాది ముందుకు వచ్చారు.

ఇక టోర్నమెంట్‌లో పాండ్యా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. మొత్తం పోటీల్లో తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో పాటు రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. అంతకుముందు జరిగిన 2024 ఐసిసి టి20 ప్రపంచ కప్ లో కూడా పాండ్యా 11 వికెట్లు తీసి 144 పరుగులు చేసి జట్టుకు కీలకంగా నిలిచాడు.



# అచ్చవెల్లి పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**- ముందస్తు ఉగాది సంబరాలు**




**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామంలో గురువారం జడ్.పి. హెచ్.ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల వార్షికోత్సవం, ముందస్తు ఉగాది సంబరాలను ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యంతో ఎన్ వెంకట నాయ నాయుడు, సి.రాజశేఖర్ రెడ్డి, కే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా పాఠశాల ప్రాంగణము ను ఆకర్షణయంగా విద్యార్థులు వేసిన అందమైన రంగవల్లులు, మామిడి తోరణాలు టెంకాయ పట్టలు, అరటి పిలకలతో అందంగా అలంకరించడం జరిగింది . అనంతరం పదవ తరగతి విద్యార్థులచేత గణపతి కలశ సరస్వతి లక్ష్మీ పూజ కార్యక్రమం చేయించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు ఉగాది వేడుకలను టెంకాయలు కొట్టి ప్రారంభం చేసిన తర్వాత ఉగాది ప్రాసస్త్యాన్ని వివరిస్తూ ప్రతి సంవత్సరం చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి తిథి నాడు నూతన తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని ఆరోజునే ఉగాది పర్వదినం జరుపుకుంటారని తెలిపారు . తర్వాత సి. రాజశేఖర్ రెడ్డి, కె. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది అంటే ఆనందం ఆశ కొత్త ప్రారంభాల పండుగ అని ఈ ఏడాది మార్చి 19వ తేదీన ఉగాది పండుగ జరుపుకో నున్నారని తెలియజేశారు. ఉగాది పచ్చడి ప్రాముఖ్యత వివరిస్తూ ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు (తీపు, పులుపు, వగరు, చేదు, ఉప్పు, కారం )జీవితం లోని సుఖదుఖాలను, మంచిచెడులను సమానంగా స్వీకరించాలని, ప్రసాదిస్తాయని. షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది పచ్చడి విశిష్టతను తెలియచేసారు. తర్వాత ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులందరికి పంచడం జరిగింది తర్వాత ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర పదవతరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు,, పెనాలు, మరియు గ్లిట్టర్ పెన్స్ వంటి పరీక్ష సామాగ్రిని అందచేశారు. తర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజ వాణి,విజయలక్ష్మి, సూరుడు నాయక్, వళ్ళిసాహెబ్, నాగరాజు నాయక్, శ్రీనివాసులు, బాలయ్య, జార్జ్ విశ్రాంత ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, కలానంద తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు రమణ**





**అనంతపురం - సూర్య వాస్తవం :** వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం ఉపయోగాల గురించి గురువారం నాడు కురుకుంట పంచాయతీలోని రమణ కొట్టాలలో ఎంపీడీవోకు సంబంధించిన అధికారి నాగరాజుతో కలిసి ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు రమణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....వికసిత్ భారత్ - జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి 125 రోజుల వేతన ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుంది. ఇది పాత ఉపాధి హామీ పథకానికి మెరుగైన రూపం. గ్రామ సభల ద్వారా పనులు నిర్ణయించుకుని, పారదర్శకంగా ఉపాధి, ఆస్తుల సృష్టిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు రమణ కోరారు. ఈ నూతన పథకం ద్వారా గ్రామీణా భివృద్ధిని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అయన పిలుపునిచ్చారు.

# ఫీజు అడిగినందుకు న్యాయవాదిపై దాడి





**పులివెందుల- సూర్య వాస్తవం :** దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. కడప జిల్లా, పులివెందుల లో న్యాయవాది మిట్ట సతీష్ కుమార్ పై దాడి గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం తన ఆఫీస్ కి రామిరెడ్డి శివానందరెడ్డి అనే వ్యక్తి నోటరీ పని నిమిత్తం కోసం తన ఆఫీసుకు వచ్చి పని చేపించుకున్నాడు. చేసినందుకు కాను న్యాయవాది సతీష్ కుమార్, శివానందరెడ్డిని 'రుసము' (ఫీజు) అడిగినందుకు నన్నే డబ్బులు అడుగుతావా అని న్యాయవాది సతీష్ పై దాడి చేసి గాయపరిచాడు. ఈ విషయం తెలుసుకున్న న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తులసీరామ్, మరియు న్యాయవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# 101 మంది బాలికలకు హెచ్‌పీఓ టీకాల పంపిణీ

**పులివెందుల - సూర్య వాస్తవం :** గర్భాశయ క్యాన్సర్ నివారణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం పులివెందుల పట్టణంలోని భాకరాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్‌సి)లో ఈరోజు విజయవంతంగా నిర్వహించబడింది.14 మరియు 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఈ టీకాలను అందించారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 101 మంది బాలికలకు హెచ్పిఓ వ్యాక్సిన్ వేసి,అనంతరం వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎండహెచ్ఓ డాక్టర్ ఎస్.ఖాజా మొయుద్దీన్ స్వయంగా పర్యవేక్షించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును,నిల్వ ఉంచిన టీకాల నాణ్యతను ఆయన పరిశీలించారు. యూపీహెచ్ వైద్యులు డాక్టర్ శాంతి కుమార్ పాల్గొని వ్యాక్సినేషన్ ప్రక్రియను సమీక్షించడమే కాకుండా, క్యాన్సర్ నివారణలో ఈ టీకా ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీహెచోఓ ఎస్.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎ యన్ ఎం లు మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.లబ్ధిదారులను గుర్తించి, వారికి అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేయడంలో సిబ్బంది కీలక పాత్ర పోషించారు. భవిష్యత్తులో మహిళలు గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే ఈ టీకా ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ పిల్లలకు సకాలంలో టీకాలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలి అని అధికారులు తల్లిదండ్రులకు సూచించారు.



# పేదలకు దుస్తుల పంపిణీ

**- వైసీపీ నాయకుడు షేక్ షబ్బీర్ సేవా కార్యక్రమం**



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ మరియు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పట్టణంలోని 14వ వార్డులో గురువారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 250 మంది మహిళలకు చీరలు, 30 మంది పురుషులకు లుంగీలు, షర్టు అందజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా పేదలు ఆనందంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ షబ్బీర్ మాట్లాడుతూ, పండుగలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. పేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా రంజాన్ సందర్భంగా దుస్తుల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలానీబి, షేక్ నజర్, షేక్ అబ్బాస్, షేక్ సమీరా, షేక్ జమీర్, షేక్ భాను తదితరులు పాల్గొన్నారు.

# మఠాధిపతి శ్రీ వెంకటాద్రి స్వామిని సన్మానించిన వైసీపీ నాయకులు

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు రత్న కుమార్ యాదవ్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజా, వైఎస్ఆర్సిపి ఆర్టిఐ జిల్లా కార్యదర్శి జోగయ్య, తిప్పన నాగార్జున నాయుడు (పంచాయతీ వార్డు మెంబర్,) సోమయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు.



# నేడు మాత గోవిందమాంబ ఆరాధన గురుపూజ మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధర్మపత్ని మాత గోవిందమాంబ ఆరాధన గురుపూజ మహోత్సవములు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆదేశాల మేరకు మఠం ఆలయ ప్రాంగణంలో జరుగునని మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవ పంచామృతాభిషేకం సహస్రనామార్చన మధ్యాహ్నం ద్వారా పూజ మరియు రాత్రి గ్రామోత్సవం నిర్వహించునని కావున భక్తాదులందరూ ఈ ఆరాధన మహోత్సవంలో తీర్థ ప్రసాదాల స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండి

**- సి.ఐ శాంతిలాల్**



**పులివెందుల క్రైమ్ - సూర్య వాస్తవం:** పులివెందుల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శాంతిలాల్, అరటి కాయల లారీల యజమానులు, మున్సిపల్ గేట్ వేలం నిర్వాహకులను సమావేశ పరచి ట్రాఫిక్‌నకు అంతరాయం కలుగకుండా పలు సూచనలు, సలహాలు చేసారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ అరటి లారీలు కాటా సమయములో వ్రాంగ్ సైడ్ పార్కింగ్ చేస్తున్నారని దీని వలన ట్రాఫిక్ నకు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని, ట్రాఫిక్ నియమాలు పాటించని లారీలపై ఎమ్ వి ఆక్ట్ మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధముగా మున్సిపల్ గెట్ వేలము నిర్వాహకులు పులివెందులటౌన్ నందు లారీలను ఆపి గెట్ వసూలు చేస్తున్నారని దీని వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున, వారు రింగ్ రోడ్డు సమీపములో గెట్ వసూలు చేయవలెనని హెచ్చరించారు.

# పదో తరగతి పరీక్షలకు 2276 మంది నియామకం



**అనంతపురం- సూర్య వాస్తవం:** ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2276 మందిని నియమించారు. ఈ మేరకు డీఈఓ కడప ప్రసాద్ బాబు, నోడల్ ఆఫీసర్ రాంప్రసాద్ గురువారం తెలిపారు. అందులో చీఫ్ సూపరింటెండెంట్లుగా 162 మంది, డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా 164 మంది, అడిషనల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా తొమ్మిది మందిని నియమిస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. ఇన్విజిలేటర్లుగా 1941 మందిని నియమించినట్లు పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9393878752 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**సింహాద్రిపురం- సూర్య వాస్తవం**

దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థాపించిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తిచేసుకుని 16 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వారి ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింహాద్రిపురం మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి వెన్నపూస రామ మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు బస్టాండు గురజాల టర్నింగ్ కుమ్మరంపల్లి కాలనీలలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సింహాద్రిపురం బుడ్డయ్యపాలెం బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేసి అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రజల సమక్షంలో ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో బిఎం బ్రహ్మానందరెడ్డి అరవింద నాత రెడ్డి నైజాం సుబ్బారెడ్డి సోమేశ్వర్ రెడ్డి మధు రెడ్డి శివారెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారకనాథరెడ్డి కిషోర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి బాబు రెడ్డి మహేశ్వర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రిషికేశవరెడ్డి ప్రసాదు మల్లికార్జున రెడ్డి జయుడు సీతారామరెడ్డి కళ్యాణ్ రెడ్డి నరసారెడ్డి శిలా ర్ నిలవర్ధన్ రెడ్డి చెన్నకేశవరెడ్డి సుదర్శన్ రెడ్డి ఈశ్వరయ్య సురేష్ శ్రీనివాసరెడ్డి జనార్ధన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి అఖిల్ రెడ్డి రమణారెడ్డి శివారెడ్డి మైనారిటీ నాయకులు షబ్బీర్ గౌస్ గౌస్ పీర్ బిలాల్ హాజ్ వల్లి ముజీఫర్ నజీర్ సమద్ ఎస్సీ నాయకులు ప్రసాద్ గంగాధర కిరణ్ శివ మధు వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**గుత్తిలో....** గుత్తి పట్టణం, గుత్తి ఆర్ఎస్‌లో గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాం రెడ్డి ఆదేశాల




మేరకు మ హానేత డా.వైఎస్ రాజశేఖర రెడ్డి ప్ర జాహిత ఆశయాలు,పేదల సంక్షేమం మరియు సామాజిక న్యాయం అనే విలువలను మార్గదర్శకంగా తీసుకు ని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయ కత్వంలో ఏర్పడిన వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ ఈ రోజు 16వ స్థాపన దినో త్సవాన్ని జరుపుకుంటోంది. ప్రజల న మ్మకంతో, సేవాతత్వంతో ముందుకు సాగుతు రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం మరింత బలం గా కొనసాగాలని ఆకాంక్షిస్తూ వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీకి హృదయ పూ ర్వక 16వ స్థాపన దినోత్సవ శుభా కాంక్షలు.తెలుపుతూ గుత్తి పట్టణం మరి యు గుత్తి ఆర్,యస్ లో మహా నేత వైయస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి వైయస్సార్ జెండా ఆ విష్క రించి కేక్ కటింగ్ చేసి సంబరా లు చే సుకున్న వైఎస్ఆర్సిపి శ్రేణు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి పట్టణ మండల కన్వీనర్లు మాజీ ప ట్టణం మండల కన్వీనర్లు ప్రజా ప్రతి నిధులు మాజీ జెడ్పిటిసి మాజీ మా ర్కెట్ యార్డ్ చైర్మన్ ప్రజా ప్రతినిధు లు మహిళా నాయకురాళ్లు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ము ఖ్య నాయ కులు, కార్యకర్తలు, వైసీపీ వీరాభిమానులు సోషల్ మీడియా సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**ఉరవకొండ నియోజకవర్గం కూడేరులో..**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువనేత వై ప్రణయ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండల అధ్యక్షుడు ధనుంజయ్య, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. యువనేత వై ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

**శింగనమలలో...** శింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ సిపి



16 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్సార్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసినారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగింది

**పులివెందులలో...**

మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే ఊపిరిగా, జననేత



వైఎస్ జగన్మోహన్ రెడ్డి నమ్మకమే ఆయుధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 22వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తల మధ్య పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఇంచార్జ మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య ఆవిర్భావ వేడుకలను నిర్వహించి రానున్న కాలంలో జగన్మోహన్ రెడ్డి అండగా పార్టీ కార్యక్రమాలతో ప్రజలకు మరింత దగ్గర కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి నాయకులు సంపత్, సోమశేఖర్, అరుణ్, భాను ప్రకాష్, దాసు, కృష్ణవేణి, మాబ్జాన్, బిబి, సుబ్బారెడ్డి, మధు, షాకీర్, నాని తదితరులు పాల్గొన్నారు.

**కనేకల్‌లో...** అనంతపురం జిల్లా కనేకల్ పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకులు వైఎస్సార్ ఆశయాలు, సంక్షేమ పథకాల ప్రాము ఖ్యతను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ ఏర్పడి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తోందని వారు తెలిపారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటి వరకు ప్రజల మద్దతుతో వైసీపీ మరింత బలపడుతూ ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, విద్య, వైద్యం వంటి రంగాల్లో పార్టీ ప్రభుత్వం చేపట్టిన



కార్యక్రమాలను వారు వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకుని నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




**వేంపల్లెలో...**

వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యలయంలో కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే రాయచోటి బైపాస్ రోడ్డు, నాల్గురోడ్ల కూడలి ప్రాంతాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. దివంగత మహానేత ఆశయ సాధనకు వైఎస్ఆర్సీపి ఆవిర్భావించిందని, పేద, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే తమ పార్టీ లక్ష్యమని శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, నేతలు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మంగారిమఠంలో...**

మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కుడలి వద్ద వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వైయస్సార్ సిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. వైసీపీ 15వ వసంతాలు పూర్తిచేసుకుని 16వ వసంతంలోకి అడుగు



పెడుతున్న సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ మండల అధ్యక్షుడు రత్నకుమార్ యాదవ్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైయస్సార్సిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజా, మాజీ ఎంపిటిసి పసుపులేటి రామయ్య, బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు యల్లటూరి శివారెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి , దుగిరెడ్డి,వైయస్సార్సీపి నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల యూత్ అధ్యక్షుడు పసుపులేటి వెంకటేష్,సోమిరెడ్డిపల్లి పంచాయతీ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు యల్లటూరి శివారెడ్డి, తిప్పన నాగార్జున నాయుడు (పంచాయతీ వార్డ్ మెంబర్), వైసిపి ఆర్టిఐ విభాగం జిల్లా కార్యదర్శి జోగయ్య, సోమయ్య, సుబ్బారెడ్డి మద్దిరెడ్డి పల్లి, దిరసవంచ నరసింహారెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఉరవకొండ నియోజకవర్గం బెళుగుప్పలో...**

ఉరవకొండ నియోజకవర్గం బెళుగుప్పలో ఘనంగా వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బెళుగుప్ప మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయుకులు, కార్యకర్తలు పాల్గొని వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు గతంలో వైస్సార్ చేసిన మంచి పనుల గురించి గుర్తుచేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు చేసుకొన్నారు. వైపీపీ నాయకులు , కార్యకర్తలు, సమన్వయంతో పనిచేసే వైస్సార్సీపీ మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని నాయకులు పిలునిచ్చారు.



## వైఎస్సార్ ఆశయాల సాధన కోసం

# పురుడు పోసుకున్న పార్టీ వైసీపీ

- ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం పురుడు పోసుకున్న పార్టీ వైసీపీ అని లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండలములోని వైస్సార్సీపి కార్యాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తో కలిసి వైస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్సార్సీపీ జెండా ఎగుర వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఏంపిపి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కష్టాలను తీర్చేందుకు తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచారన్నారు.కాంగ్రెస్, టిడిపి పార్టీలు కుమ్మక్కై వైస్సార్ తనయుడు జగనన్న పై తప్పుడు కేసులు బనాయించి 16 నెలలు జైలు పాలు చేసారన్నారు.ప్రజల కు ఇచ్చిన మాట కోసం ఏ మాత్రం వెనుకడుగు వేయని జగన్నన్న నేనున్నానంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారాన్నారు. పాద యాత్రలో సమస్యలు వింటూ "నేను విన్నాను, నేనున్నాను" అని నినాదంతో ప్రజలకు భరోసా ఇచ్చారని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర ఆభివృద్దే ధ్యేయంగా పుట్టుకొచ్చిన వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, 2019 ఎన్నికల్లో దేశ చరిత్రలో రికార్డు స్థాయి చరిత్ర సృష్టించి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజు నుండి ప్రజా సంక్షేమం-అభివృద్ధికి అహర్నిశలు తపించా రని, గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పి దేశంలోనే మన రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వైసీపీ యువనాయకుడు గజేంద్రా రెడ్డి, సర్పంచ్లు వెంకట నారా యణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, రమణయ్య,జనార్ధన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, మహేంద్ర బాబు, చెంద్రాయుడు, ఎంపీటీసీ సభ్యులు శంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, దస్తగిరి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, ఉపసర్పంచ్ లు రాజారెడ్డి, నరేష్, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, ఖాజా, ఇస్మాయిల్, వైసీపీ నాయకులు సెల్వరాజ్, రవి రెడ్డి, గంగిరెడ్డి, నారద, సభ పతి నాయుడు, జగన్నాదా నాయుడు, అంజి, ఢిల్లీ విశ్వనాధ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రమణ, గంగరాజా,వెంకట్రాంరెడ్డి ,చిన్నప్ప, వైసీపీ నాగరాజా, రాజేష్, అంజనేయులు, శ్రీను, రాము, అన్నయ్య, బాలాజీ, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.